# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -76 | శనివారం 6-1-2024 | పేజీలు -4. | వెల రూ.2/-





## పోలీస్ అధికారిగా గోపీచంద్..

## కన్న తండ్రే కాలనాగులా కాటేశాడు



- నమ్మకంతో బయటకు వెళితే మరిన్ని బాధలు

-పలుమార్లు అత్యాచారానికి గురైన బాలిక

-పోలీసులకు ఫిర్యాదుతో కేసు నమోదు

వివరాలు 2లో

## వైసిపికి మరో బిగ్ షాక్

- కాపు రామచంద్రారెడ్డికి టిక్కెట్ నిరాకరణ

-నమ్మించి గొంతు కోశారన్న కాపు

-భార్యాభర్తలం ఇద్దరం పోటీ చేస్తామని ప్రకటన



2లో

## 92కు చేరిన జపాన్ మృతుల సంఖ్య

92కు చేరిన జపాన్ మృతుల సంఖ్య



వివరాలు 2లో

## బిఆర్‌ఎస్‌లో భగ్గుమన్న

# వర్గవిభేదాలు

తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ



హైదరాబాద్,జనవరి5 జనవాహిని
బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికిహాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు

- మిగతా 2లో పేజిలో

## యూపీఎస్సీ చైర్మన్‌కు

# ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

## కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్‌తోనూ రాష్ట్ర బృందం సమావేశం

- యూపీఎస్సీలా టీఎస్‌పీఎస్సీ!
- నియామకాల కమిషన్‌ను తీర్చిదిద్దేందుకు సహకరించండి
- ఢిల్లీలో గంటన్నర పాటు భేటీ.. నియామకాలు, పరీక్షల నిర్వహణ, పారదర్శకతపై చర్చ..
- రాజకీయ జోక్యం లేకుండా టీఎస్‌పీఎస్సీ పాలక మండలిని నియమిస్తామని వెల్లడి
- రాష్ట్ర సర్కారుకు సహకరిస్తామన్న యూపీఎస్సీ చైర్మన్
- టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని హామీ



న్యూఢిల్లీ: జనవాహిని
యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (యూపీఎస్సీ) తరహాలో 'తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)'ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకోసం సహకరించాలని యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ మొదలు పోస్టుల భర్తీ వరకు యూపీఎస్సీ తరహాలోనే జరిగేలా తగిన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రెండు రోజుల పర్యటన కోసం ఢిల్లీ వచ్చిన రేవంత్‌రెడ్డి శుక్రవారం యూపీఎస్సీ చైర్మన్‌తో, అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబ ంధించిన పలు అంశాలపై చర్చించారు. వినతిపత్రాలు సమర్పించారు.

- మిగతా 2లో పేజిలో



అర్హులు ఎవ్వరూ

## సంక్షేమాన్ని మిస్ కావద్దు

- ప్రజలకు తోడుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

# విచారణ అనగానే వణుకు

అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది

మంచిని జీర్ణించుకోలేకే కెటీఆర్ చిల్లర మాటలు

తొమ్మడిన్నరేళ్లు తెలంగాణను అడ్డంగా దోచుకున్నారు

బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు



వరంగల్,జనవరి5జనవాహిని
: తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు.. కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించి

- మిగతా 2లో పేజిలో



## ఆర్థికంగా చితికిపోయాం..

# ఆదుకోండి

నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

రోణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ

న్యూఢిల్లీ,జనవరి5:జనవాహిని
ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్

- మిగతా 2లో పేజిలో


# 92కు చేరిన జపాన్ మృతుల సంఖ్య

టోక్యో,జనవరి5 జపాన్‌లో భూకంప మృతుల సంఖ్య 92కి చేరింది. గల్లంతైన వారి సంఖ్య 242కి చేరిందని అధికారులు శుక్రవారం తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం రోజున 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. అనంతరం వందలాదిగా వచ్చిన ప్రకంపనలకు సుమారు 330 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నా యని, గురువారం మధ్యాహ్నం వాజిమాలోని వారి నివాసాల శిథిలాల నుండి ఇద్దరు మహిళలను బయటకు తీసినట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో నోటో ద్వీపకల్పంలోని ఓడరేవు నగరమైన వాజిమా కూడా ఒకటి. ప్రకంపనల తీవ్రతకు అగ్ని ప్రమాదం సంభవించడంతో వందలాది ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాంతమంతా మసి, పొగ వ్యాపించి ఉన్నాయి. సుజు ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఫిషింగ్ బోట్లు మునిగిపోయాయి. సునామీ ధాటికి బోట్లు ఎగిరిపడ్డాయి. ఇషికావా ప్రాంతానికి విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయాయి. సుమారు 30,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, రెండు సమీప గ్రామాలు సహా 89,800 గృహాలకు నీటి పంపిణీ నిలిచిపోయింది. వందలాది మంది ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారు. అయితే ఇప్పటి వరకు 242 మంది ఆచూకీ లేకుండాపోయినట్లు తెలుస్తోంది. రెస్క్యూ బృందాలు సుమారు 72 గంటల పాటు తీవ్రంగా అన్వేషించారు. రెస్క్యూ ఆపరేషన్ గురువారం ముగిసిపోవడంతో.. 242 మంది ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభమైంది. సెల్ఫ్ డిఫెన్స్ దళాలు మిస్సైన వారి గురించి తీవ్రంగా వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కూలిన ఇండ్ల కింద అనేక మంది చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. సుజు, వాజిమా పట్టణాల్లో ఎక్కువగా ఇండ్లు కూలాయి. అక్కడ మిస్సైన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికీ ఇంకా వేలాది ఇండ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడడం, రోడ్లు బ్లాక్ కావడం వల్ల అనేక మంది దూరంగా ఉండిపోవాల్సి వస్తోంది. ప్రతి ఒక్కర్నీ గుర్తించే వరకు రెస్క్యూ ఆపరేషన్ ఆగదు అని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. భూకంప బాధితుల కోసం ఈసారి బడ్జెట్‌లో 34 మిలియన్ల డాలర్లు కేటాయించినట్లు జపాన్ సర్కారు తెలిపింది.

# కన్న తండ్రే కాలనాగులా కాటేశాడు

హైదరాబాద్,జనవరి5 కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే ఆ యువతి పాలిట మృగాడయ్యాడు. లైంగికంగా వేధిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. చివరికి భరించలేని బాధితురాలు, అమ్మా.. నన్ను నాన్న ఇలా చేస్తున్నాడంటూ తల్లికి చెప్పినా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ మందలించింది. ఇక దిక్కు తోచని స్థితిలో తండ్రి బారి నుంచి తప్పించుకునేందుకు ఆమె బయటకు రాగా.. అక్కడ కూడా మరో మృగాడు వేటాడాడు. తండ్రి నుంచి తప్పించుకునేందుకు ఆమె వేసిన అడుగులు మరింత ప్రమాదంలోకి నెట్టేశాయి. రైలులో పరిచయమైన ఓ యువకుడితో ప్రేమాయణం సాగినా, ఉపాధి ఆశతో మరో యువకుడి వెంట వెళ్లి మోసపోయింది. హైదరాబాద్ జీడిమెట్ల పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బీహార్ కు చెందిన ఓ కుటుంబం ఉపాధి కోసం వలస వచ్చి కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. కుమార్తె (18) తొమ్మిదో తరగతి వరకూ చదువుకుంది. కుటుంబీకులు కరోనా కారణంగా చదువు మాన్పించడంతో ప్రస్తుతం ఆమె ఇంటి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో కొంతకాలంగా తండ్రి లైంగికంగా వేధించడం ప్రారంభించాడు. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.

# అర్హులు ఎవ్వరూ సంక్షేమాన్ని మిస్ కావద్దు




అమరావతి,జనవరి5అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింపచేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందనివారికి మరో అవకాశమిస్తూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. గత ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందనివారికి నిధులను సిఎం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ లబ్ధిదారులెవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కాకూడదన్నారు. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో లబ్ధి అందనివారికి నగదు జమ చేస్తున్నామని తెలిపారు.

68,990 మందికి రూ. 97.76 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి 6 నెలలకోసారి ఈ నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గత 55 నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2,46,551 కోట్లు అందించామన్నారు. వలంటీర్లు స్వయంగా వెళ్లి లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించాలని సిఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులతో సీఎం వైఎస్ జగన్ మాట్లాడారు. అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు.. జనవరి-జూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్-జూలైలోను.. అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్-జనవరిలో సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈరోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతోంది. నా దగ్గర నుంచి మొదలు పెడితే కలెక్టర్లు, కింది స్థాయిలో సచివాలయం వరకు ప్రతి ఒక్కరికీ ఇదొక పెద్ద సంతృప్తినిచ్చే కార్యక్రమం. ఎవరికైనా ఎప్పుడైనా ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దాన్ని పరిష్కరించడం కోసం వారి తరపున, మంచి సేవకుడిగా ప్రభుత్వం ఉందని భరోసా కల్పించే కార్యక్రమం. ఎవరైనా ఏ కారణం చేతనైనా పొరపాటున ఏ పథకం అయినా అందకపోతే, అర్హత ఉండి కూడా పథకం అందకపోయిన పరిస్థితి వచ్చినప్పుడు స్కీమ్ అయిపోయిన తర్వాత నెల సమయం ఇచ్చి అప్లికేషన్ పెట్టించి, వెరిఫికేషన్ చేయించి ఆ లబ్ధిదారుడికి మంచి జరిగిస్తూ నష్టపోకుండా లబ్ధిని అందజేసే ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. 2021 డిసెంబర్‌లో ఈ కార్యక్రమం మొదలు పెట్టి ప్రతి ఆరు నెలలకోసారి చేస్తున్నాం.

ఈరోజు ఐదోసారి చేస్తున్నాం. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మళ్లీ తోడుగా ఉంటూ నిలబడుతూ దాదాపు రూ.1,700 కోట్లు వారికి అందజేసే కార్యక్రమం. ఈరోజు దాదాపు వివిధ పథకాలకు సంబంధించి 68,990 మందికి వివిధ పథకాల ద్వారా లబ్ధిని వారికి మళ్లీ అందజేస్తూ రూ.98 కోట్లకు సంబంధించిన మొత్తాన్ని వాళ్ల బ్యాంకు ఖాతాల్లో అందేట్టుగా చేస్తున్నాం. అమ్మ ఒడి అనే కార్యక్రమం ద్వారా ఇంతకు ముందు పథకం తీసుకొచ్చినప్పుడు 42.62 లక్షల మంది అర్హత పొందారు. డబ్బులు ఖాతాల్లో పడ్డాయి. మిస్ ఔట్ అయిపోయిన 40,616 మంది ఉంటే వారికి కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, వెరిఫికేషన్ పూర్తి కావడం వారికి మళ్లీ వెనక్కి వచ్చేట్టుగా చేస్తున్నాం. జగనన్న చేదోడులో అప్పట్లో 3.25 లక్షల మందికి మంచి జరిగింది.

# న్యూజెర్సీలో ఇమామ్ హత్య

## నెవార్క్?లోని ఓ మసీదు బయట ఘటన



నెవార్క్ : న్యూజెర్సీలో దారుణం చోటుచేసుకుంది. మసీదు బయట ఓ ఇమామ్?ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. బుధవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది.

న్యూజెర్సీ స్టేట్?లోని అతిపెద్ద సిటీ నెవార్క్‌లో మస్జిద్ -మహమ్మద్ మసీదు దగ్గర్లో ఉదయం 6 గంటలకు ఇమామ్ హసన్ షరీఫ్ తన కారులో వెళుండగా.. దుండగులు కాల్పులు జరిపారు. వెంటనే అతన్ని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించగా ట్రీట్మెంట్ పొందుతూ చనిపోయాడు. షరీఫ్.. ఐదేండ్లుగా స్థానిక మసీదులో రెసిడెంట్ ఇమామ్‌గా కొనసాగుతున్నారని నెవార్క్ పబ్లిక్ సేఫ్టీ డైరెక్టర్ ఫ్రిట్జ్ ఫ్రాగే తెలిపారు. సర్వమత సమాజంలో లీడర్ గా కూడా పనిచేశారని పేర్కొన్నారు. దుండగులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని, నిందితుల సమాచారం తెలిసిన వారు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# చంద్రబాబు ఎవరికి ఏం చేశారని కదలిరావాలి: పేర్ని నాని



,తాడేపల్లి: చంద్రబాబు ఎవరికి ఏం చేశారని కదలిరావాలి అంటూ ఎద్దేవా చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలు ఎందుకు రావాలో చంద్రబాబు చెప్పలేదన్నారు.

ఎంతసేపు సీఎం జగన్‌ను దూషించడమే చంద్రబాబు పని అంటూ మండిపడ్డారు.'చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కనిగిరి గుర్తుకు రాలేదా? 14 ఏళ్ల పాలనలో గ్రామాల్లో ఒక్క ఆఫీస్ అయినా చంద్రబాబు కట్టారా?. చంద్రబాబు పాలనలో ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచారా?. చంద్రబాబు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబు, పవన్ చేసిందేమీ లేదు. ఇప్పుడు అధికారంలోకి వస్తే ఏదో చేస్తామని చెప్తుతున్నారు” అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు.

# మహబూబ్‌నగర్ ప్రమాదం..

మహబూబ్‌నగర్ జిల్లా: వారం సంత దినం కావడంతో కూరగాయలు, సరుకుల కోసం వచ్చిన గ్రామీణులు తిరుగు ప్రయాణంలో ఆటోలో వెళుండగా డీసీఎం వాహనం అతివేగంగా ఢీకొంది. ఇందులో ఆరుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా బైక్‌పై వెళ్తున్న మరొకరికి తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్టు స్థానికులు తెలిపారు

. ఈ సంఘటన మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని చౌరస్తాలో చోటు చేసుకుంది. చౌరస్తాలో పోలీసు సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో ఈ ప్రమాదానికి కారణంగా స్థానికులు భావిస్తున్నారు. మృతులంతా మండలంలోని మోతి ఘనాపూర్ గ్రామానికి చెందిన వారని స్థానికులు తెలిపారు. మృతుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# యూపీఎస్సీ చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

(మొదటి పేజి తరువాయి)

తగిన సహకారం అందించండి

మంత్రి ఉత్తమ్, సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులతో కలసి ఢిల్లీలోని యూపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్‌కుమార్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీలో టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన అంశంపై చర్చించారు. వివాద రహితంగా పరీక్షల నిర్వహణ, నియామకాల్లో పారదర్శకత విషయంలో సహకరించాలని వారిని కోరారు. యూపీఎస్సీ పారదర్శకత పాటిస్తోందని, అవినీతి మరక అంటకుండా సమర్థవంతంగా పనిచేస్తోందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రశంసించారు.

### ఏడాది చివరికల్లా రెండు లక్షల ఉద్యోగాలు

తెలంగాణలో చేపట్టే నియామకాల్లో నూతన విధానాలు, పద్ధతులను పాటించాలని నిర్ణయించినట్టు యూపీఎస్సీ చైర్మన్, కార్యదర్శికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని.. ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాన్ని రాజకీయం చేసి.. కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. ఫలితంగా పేపర్ లీకులు, నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఓ ప్రహసనంగా మారిందని పేర్కొన్నారు. తాము రాజకీయ



ప్రమేయం లెకుండా టిఎస్‌పిఎస్సి చైర్మన్, సభ్యుల నియామకం చేపడతామని.. అవకతవకలకు తావులేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని చెప్పారు.

### సీఎం దృష్టి సారించడం అభినందనీయం

టీఎస్‌పీఎస్సీ నియామకాల ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించడం అభినందనీయమని యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోని పేర్కొన్నారు. యూపీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకంలో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని.. సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని ఆయన వివరించారు. టీఎస్‌పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దే ప్రయత్నానికి తాము సహకారం అందిస్తామని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు సభ్యులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తామని వివరించారు. ఈ భేటీలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి వాణిప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్మును దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. ఉద్యమకారులను అన్యాయంగా బయటకు పంపింది ఎవరు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు గానీ, కొండగట్టు వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో 63 మంది చనిపోతే స్పందించని నేతలకు ఇప్పుడు నోరు లేస్తుంది ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైంది.. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిందెవరు ? రైతుల రుణమాఫీ ఇస్తామని ఎగ్గొట్టింది ఎవరో చెప్పాలని నిలదీసారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ అహంకారంతో పరిపాలన అస్తవ్యస్త మైందన్నారు. అధికారం కోల్పోగానే ఇప్పుడు ప్రజలపై ప్రేమ, అనురాగాలు పుట్టుకొచ్చాయా. ప్రజల కోసం తొలిరోజు నుంచే పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి కొండా సురేఖ అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మీ కుటుంబంలోని మహిళలనో, మీ పార్టీ మహిళా లీడర్లనో ఒక్కసారి ఆర్టీసీ బస్సులో ఒక్కసారి ప్రయాణం చేయాలని చెప్పండి. మా హామీలు అమలవుతున్నాయో లేదో తెలుస్తుంది. ప్రజలను లైన్లలో నిలబెట్టి.. ప్రతిరోజు ప్రజలను గోస పెడుతున్నమని మాట్లాడటం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. గడీలు, ఫామ్ హౌజ్లో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌కు ప్రజల బాధలు ఇప్పుడు కనిపిస్తున్నాయా అని మంత్రి కొండా సురేఖ ప్రశ్నించారు. వరంగల్ లో సెంట్రల్ జైల్ ను కూల్చి, హాస్పిటల్ ఎందుకు కట్టారు. హాస్పిటల్ మంచి వాతావరణంలో కట్టాలని సూచిస్తే తప్పుగా ప్రచారం చేశారు. ఆందోళనలు, ధర్నాలపై సైతం నిషేధం విధించి.. ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రగతిభవన్ ఇనుప బారికేడ్లు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి చేపట్టామన్నారు. శ్వేతపత్రాలతో ఎవరు భయపడుతున్నారు... ? తెలంగాణను అప్పులపాలు చేసింది ఎవరు? కాంగ్రెస్ వస్తే పరిశ్రమలు పోతాయి.. కరెంటు పోతుందని మీరు చేసిన విష ప్రచారం ప్రజలు ఇంకా మరిచిపోలేదు అన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు అని, అందుకే ఎన్నికల ప్రచారంలో బీజేపీని కేసీఆర్ విమర్శించలేదన్నారు. లిక్కర్ స్కామ్ ఎటు పోయింది? ఎవరు ఎవరితో అంట కాగారు? ప్రధాని మోదీని ఒక్క మాట అనేందుకు కేసీఆర్ భయపడ్డారు! ల్యాండ్ క్రూజర్ వెహికల్స్ 22 కొనుగోలు చేసి విజయవాడలో పెట్టింది నిజం కాదా? వీవీఐపీల భద్రత కోసం వాహనాలు కొనుగోలు చేయాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటే ప్రజలకు ఎందుకు చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ అక్రమాలను వదిలేది లేదని హెచ్చరించారు.

# ఆర్థికంగా చితికిపోయాం..ఆదుకోండి


(మొదటి పేజి తరువాయి)



.సమస్యలపై చర్చించారుఅనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు సమావేశం కొనసాగింది. కేంద్ర నుంచి బీఆర్జీఎఫ్ కింద రావలసిన రూ.1800 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాలని వినతించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వైసిపికి మరో బిగ్ షాక్

అమరావతి,జనవరి5 వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ చీఫ్, సీఎం జగన్ కు పంపించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామచంద్రారెడ్డి.. సీఎం జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్‌ను నమ్ముకుని కాంగ్రెస్ నుంచి వచ్చానన్న రామచంద్రారెడ్డి... తనకు మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. జగన్ చెప్పిన ప్రతి పని చేశామని ఇప్పుడు... సర్వేపేరు చెప్పి టికెట్ ఇవ్వలేమనడం బాధగా ఉందని కాపు రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం జగన్ తనకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్యాణదుర్గం నుంచి తాను, రాయదుర్గం నుంచి తన భార్య స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు.?




(మొదటి పేజి తరువాయి)

# ... భగ్గుమన్న వర్గవిభేదాలు

వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషి చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది.

కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం

## విజయ మెడల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు




అందరికీ అందుబాటులో వైద్యసేవలు తీసుకురావడమే తన లక్ష్యమని పల్సస్ సీఈవో డా. గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. విజయ మోడల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థల సహకారంతో రాజాం, పాల కొండ, శ్రీకాకుళంలో నిర్వహించిన వైద్యారోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా సేవాదృక్పథంతో ఆస్పత్రులు ప్రారంభించామన్నారు. పల్లె పేదలకు ఉచితవైద్యం అందించేందుకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం అంటే అనారోగ్యం లేకపోవడమే ఒక్కటే కాదని, శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు కూడా బాగున్నప్పుడే ఆరోగ్యంగా ఉన్నట్లు అని గుర్తించే ఉత్తరాంధ్రలో అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రలో అఫర్డబుల్ హెల్త్కేర్ లక్ష్యంగా పల్సస్-విజయ మోడల్ హాస్పిటల్ కృషి చేస్తోందన్నారు. %+%20లో టెక్, హెల్త్ సమ్మిట్లు నిర్వహించిన తాను %+%20 లక్ష్యాలలో ప్రధానమైన అందరికీ అందుబాటులోకి వైద్యం తీసుకురావాలనే హెల్త్కేర్ మోడల్ హాస్పిటల్ ప్రారంభించానన్నారు. ఈ ఆస్పత్రుల ప్రారంభం వల్ల గ్రామీణ ప్రాంతాల పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించగలమని గేదెల శ్రీనుబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. విజయ మోడల్ హాస్పిటల్ ద్వారా అందరికీ అందుబాటులోకి వైద్యం తెచ్చామన్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తూనే, గ్రామీణ సమాజాలు ఎదుర్కొంటున్న వైద్యారోగ్య సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఆర్థిక వృద్ధి, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. వెనకబడిన ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే, విద్య, విజ్ఞాన, వైద్యరంగాల ద్వారా తమ పల్సస్ విశేష సేవలు అందిస్తోందన్నారు. ఈ వైద్యశిబిరాలలో 100 మంది వైద్యులు హాజరై, దాదాపు పదివేల మందికి వైద్యపరీక్షలు చేశారు.

## జూనియర్ డాక్టర్ల డిమాండ్ల పరిష్కారానికి బ్రిటన్ ప్రభుత్వం సుముఖత ?




లండన్ : అనూహ్యమైన రీతిలో ఆరు రోజుల పాటు సమ్మెను చేపట్టిన జూనియర్ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరించేందుకు బ్రిటన్ ప్రభుత్వం సుముఖంగా వుందని ఎన్హెచ్ఎస్ నేత సూచనప్రాయంగా గురువారం తెలిపారు. సమ్మె నేపథ్యంలో పెరుగుతున్న ఒత్తిడే ఇందుకు ప్రధాన కారణంగా వుంది. మరోపక్క సమ్మెలో వున్న జూనియర్ డాక్టర్లకు సంఘీభావంగా ప్రజల నుండి మద్దతు పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ఎన్హెచ్ఎస్ ట్రస్ట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్హెచ్ఎస్ సమాఖ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్ మాథ్యూ టేలర్ రేడియో 4తో మాట్లాడుతూ, వివాదాన్ని పరిష్కరించే దిశగా పురోగతి వుందనడానికి ప్రాతిపదిక వుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఇదిలావుండగా, గంటకు 15 పౌండ్ స్టెర్లింగ్ల నుండి 21కి తక్షణమే పెంచాలని తాము కోరడం లేదని బిఎంఎ సహ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ త్రివేది పదే పదే చెబుతూ వస్తున్నారు. 2008 స్థాయికి వేతనాలను పునరుద్ధరించాలని కోరామని, ప్రభుత్వం అందుకు సుముఖంగా లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం జాప్యందారీ ఎత్తుగడలు అనుసరిస్తే మరింత కఠినమైన కార్యాచరణ వుంటుందని ఆయన స్పష్టం చేశారు. సమ్మె ముగిసేలోగా ప్రభుత్వం చర్చలకు సిద్ధం కావాలన్నారు.

## రాయచూరులో డాక్టర్ సహా నలుగురికి..



రాయచూరు,: గడిచిన రెండు వారాలుగా రాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో జిల్లాలోనూ నలుగురికి పాజిటివ్ నిర్ధారణ అయిన ట్లు బుధవారం అధికారులు ప్రకటించారు. రాయచూరు నగరంలోని ఒక వైద్యుడితో పాటు మాన్వి తాలూకా బ్యాగవాట్, మాడగిరి, మాన్వి పట్టణంలో ఒక్కొక్కరికి పాజిటివ్ ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. ఈ నలుగురికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటి వరకు 582 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా దగ్గు, జ్వరం, జలుబు ఉన్న వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తున్నట్లు వైద్యులు చెప్పారు. కొవిడ్ పాజిటివ్ కేసులు నిర్ధారణ అయిన పక్షంలో రిమ్స్ ఆస్పత్రిలో ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 20 పడకల ఐసీయూ కేంద్రాన్ని సిద్ధం చేసి ఉంచినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పాటు ప్రతి తాలూకా కేంద్రంలో ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 10 ఐసీ యూ పడకలను అందుబాటులో ఉంచామన్నారు. కాగా ప్రస్తుతం వస్తున్న వేరియంట్ వల్ల ఎలాంటి ప్రాణపాయం లేకపోయినా ప్రజలు తగిన జాగ్రతలు పాటించాలని అధికారులు చెబుతున్నారు.

## ఆస్పత్రిలో, మూతికి మాస్క్ తో ఉర్ఫీ.. అసలేమైంది..?



సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ను షేర్ చేసిన వెంటనే, అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.. నటి, బిగ్ బాస్ కంటెస్టెంట్ ఉర్ఫీ జావేద్ ఆసుపత్రిలో చేరారు. గురు వారం (జనవరి 4), ఉర్ఫీ ఇన్స్టాగ్రా మ్లో ఒక చిత్రాన్ని పంచుకుంది. ఇందులో ఆమె ఆసుపత్రి బెడ్పై పడుకుంది. అయితే, ఆమె ఆసుపత్రిలో చేరడానికి గల కారణాలను సోషల్ మీడియా సంచలనం వెల్లడించలేదు. ఉర్ఫీ ఆక్సిజన్ మాస్క్ ను ధరించి కనిపించింది. ఆమె అనారోగ్యంతో ఉన్నప్పటికీ, నటి కెమెరాకు పోజులిస్తూ నవ్వింది. “2024ని బ్యాంగ్తో ప్రారంభించండి” అని ఆమె తన పోస్ట్కు క్యాప్షన్ ఇచ్చింది. డిసెంబరు 26న ముంబైలోని జుహూలోని ఓ రెస్టారెంట్లో ఉర్ఫీ వెయిటింగ్ టేబుల్స్ కనిపించింది. ఆమె ఒక వీడియోను పంచుకుంది. గిగ్తో తన కలను సాకారం చేసుకున్నట్లు పేర్కొంది. ఏ ఉద్యోగం పెద్దది లేదా చిన్నది కాదని పంచుకుంది. ఇందులో ఆమె వెయిట్రెస్ వేషధారణలో కనిపించింది. కస్టమర్ల నుండి ఆర్డర్లు తీసుకుంటూ రెస్టారెంట్ మేనేజర్తో మాట్లాడుతోంది. ఆమె తన సంపాదనను క్యాన్సర్ పేషెంట్ ఎయిడ్ అసోసియేషన్కు అందజేస్తానని, అలాంటి ‘దయతో కూడిన చర్యలను’ కొనసాగించడానికి కట్టుబడి ఉన్నానని ప్రకటించింది. ఉద్యోగంలో ఉన్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి వెయిట్రెస్గా మారాలనుకుంటున్నట్లు సోషల్ మీడియా సంచలనం కూడా పంచుకుంది. డైనర్లు వేచి ఉన్న సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించడం ఆమె చూసినప్పటికీ, అతిథులు ఆమె పట్ల, తినుబండారంలోని సిబ్బంది పట్ల దయతో ఉన్నారు. ఇక ఉర్ఫీ ఆమె బోల్డ్ అండ్ అవుట్-ఆఫ్-ది-బాక్స్ సార్టోరియల్ ఎంపికల కారణంగా తరచుగా ఆకట్టుకుంటుంది. ఆమె తరచుగా ముంబైలోని వివిధ ప్రదేశాలలో కనిపిస్తుంది. ఆమె పాప్లతో ఇంటరాక్ట్ అయ్యేలా చూసుకుంటుంది. వారి కోసం పోజులిస్తుంది. ఉర్ఫీ ఆన్లైన్లో ద్వేషం, విమర్శలకు కూడా గురైంది. ఇక ఆమె వర్క్ ఫ్రంట్ విషయానికొస్తే.. ఉర్ఫీ ‘పంచ్ బీట్ సీజన్ 2’, ‘బడే భయ్యా కి దుల్హనియా’, ‘మేరీ దుర్గా’, ‘బేపన్నా’ వంటి షోలలో భాగమైంది. కరణ్ జోహార్ బిగ్ బాస్ లో పాల్గొన్న తర్వాత ఆమె ప్రజాదరణ పొందింది.

## రక్తం అమ్మకానికి కాదు : కేంద్రం




న్యూఢిల్లీ): రోగులకు అవసరమైన రక్తాన్ని కొన్ని బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు అధిక ధరలకు అమ్ముకుంటున్నాయని ఫిర్యాదులు వస్తున్ననేపథ్యంలో వీటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రక్తానికి వసూలు చేస్తున్న అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని నిర్ణయించినట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) వెల్లడించింది. ‘రక్తం అమ్మకానికి కాదు’ అనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని సూచించింది.”రక్తానికి అధిక రుసుం అంశంపై గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ 62వ సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో చర్చలు జరిపారు. ‘రక్తం అమ్మకానికి కాదు’ అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. దాన్ని సరఫరా మాత్రమే చేయాలని నిర్ణయించారు. బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ రుసుం వసూలు చేయాలని సిఫార్సు చేశారు’ అని డిసెంబర్ 26నాటి లేఖలో డిసిజిఐ పేర్కొంది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఔషధ నియంత్రణ విభాగాలకు తెలియజేసినట్లు తెలిపింది.కాగా, కేంద్రం తాజా మార్గదర్శకాల ప్రకారం రక్తం లేదా రక్తం విభాగాలకు (ప్లాస్మా, తెల్లరక్తకణాలు వంటివి) రూ.250 నుంచి రూ.1550 వరకు మాత్రమే వసూలు చేయాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులకు డిసిజిఐ సూచించింది. కొన్ని ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు అధిక రుసుం వసూలు చేస్తున్నాయనే విమర్శలున్నాయి. రక్తదానం చేయని పక్షంలో ఒక్కో యూనిట్కు రూ.3000 నుంచి రూ.8వేల

## నిన్న ఒక్కరోజే 761 కొత్త కేసులు.. 12 మరణాలు



దేశంలో కరోనా వైరస్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా 24 గంటల వ్యవధిలో 761 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నిన్న ఒక్కరోజే 838 మంది కోలుకున్నారు. దీంతో మొత్తం వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,44,78,885కి చేరింది. ప్రస్తుతం దేశంలో 4,334 కేసులు యాక్టివ్గా ఉన్నాయి.ఇక నిన్న ఒక్కరోజే 12 మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మహమ్మారి కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,385కి ఎగబాకింది.ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ఇక ఇప్పటి వరకూ 220.67 కోట్ల (220,67,79,081) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది.మరోవైపు దేశంలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ జేఎన్.1 (%జీచీ%.1) కేసులు పెరుగుతూనే ఉన్నాయి. ఈ తరహా కేసులు 12 రాష్ట్రాలకు పాకాయి. జనవరి 3వ తేదీ వరకూ దేశంలో జేఎన్.1 కేసులు 541కి పెరిగాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి.

## వామ్మో బాగానే పెరిగాయిగా.. 260 మందికి కొవిడ్ పాజిటివ్



బెంగళూరు,(ఆరోగ్యజ్యోతి): రాష్ట్రంలో కొవిడ్ పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. బుధవారం 260 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. 228 మంది కోలుకోగా ఒకరు మృతి చెందారు. 1175 మంది చికిత్సలు పొందుతుండగా హెూం ఐసొలేషన్లో 1107 మంది, ఆసుపత్రిలో 68 మంది ఉన్నారు.

బెంగళూరులో 134 మంది, మైసూరులో 24, బెంగళూరు గ్రామీణ 20 మంది, శివమొగ్గలో 11 మందికి వైరస్ ప్రబలగా దాదాపు అన్ని జిల్లాల్లోనూ పదిలోపు కేసులు నమోదయ్యాయి.

# డిగ్రీ గా మారిన ఫార్మసీ



విద్యార్థులు ఫార్మా విద్య అభ్యసిస్తే మంచి ఉద్యోగం, లేదా స్వయంగా మెడికల్ షాప్ నిర్వహించుకోవచ్చనే భ్రమలో ఈ కోర్సులలో చేరుతున్నారు. కానీ ఆ విద్యార్థుల అంచనాలకు తగ్గట్టు ఆ కోర్సులలో ఉద్యోగ కల్పన జరగడం లేదు. కనీసం మెడికల్ షాప్ నిర్వహించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక చాలా మంది ఫార్మసీ కోర్సు చదివిన వారు ఆర్థిక శక్తి ఉన్న వారికి లైసెన్స్ రోజుకు కేవలం యాభై రూపాయలకు అమ్ముకోవడం జరుగుతుంది. పైగా షాప్ యజమానులు మందులపై ఏ అవగాహన లేని వారిని కౌంటర్ దగ్గర ఉంచి, వినియోగదారుడు అడిగిన మందుకు బదులు ఏదో మందు ఇచ్చి వెళ్ళగొడుతున్నారు. నేడు కొన్ని కార్పొరేట్ ఫ్రాంచైజ్ మెడికల్ షాప్ సంస్థలు, కార్పొరేట్ హాస్పిటల్స్ వారు ఫార్మాసిస్టులను చిన్న చూపు చూస్తూ వారితో మందుల పెట్టెలు మోయించడం, లేదా షాప్ శుభ్రపరిచే పనులకు వాడుతున్నారు.వైద్య రంగంలో ఫార్మసిస్టు పాత్ర కీలకం. రోగులకు మందులు ఇవ్వాలన్నా, వైద్యులు వ్రాసిన చిట్టి లో ఉన్న మందులు లేకపోతే మిశ్రమం కలిగిన మందులు ఇచ్చే బాధ్యత తనది. కానీ జిల్లాకో డ్రగ్ ఆఫీసర్ ఉండి కూడా మెడికల్ షాపులు, హాస్పిటల్స్ సందర్శించి, ప్రతి షాప్లో ఫార్మిసిస్టు ఉన్నాడా లేడా అనేది గమనించాలి. కానీ వారే పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రభుత్వం జెనరిక్ మందులు వాడాలని ఎంతగా ప్రచారం చేసినా షాప్ నిర్వహకులు జెనెరిక్ మందులను ప్రజలకు అందుబాటులో ఉంచడం లేదు. వైద్య పరిశోధన రంగంలో ఎన్నో మార్పులు వచ్చినా ఫార్మసిస్ట్ రంగంలో మార్పు రానందువల్ల ఫార్మసీ విద్య అభ్యసించిన వారికి తగిన ప్రోత్సాహం లేక చదివిన వారికి ఉద్యోగం లేకపోవడంతో ఫార్మసీ విద్యగా మారిపోయింది.

## విద్య సంస్కారమే ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచాలన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్: జనవరి 5 మహబూబ్ నగర్ నియోజవర్గం పట్టణాంలో వివిధ కళాశాలలో పాఠశాలల్లో విద్య సంస్థలకు చెరుకోని అక్కడికి ప్రతి విషయాన్ని తెలుసుకున్న మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూవిద్య సంస్కారం ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచుతుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు సెట్విన్ సంస్థ మరియు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఆన్లైన్ ద్వారా కోర్సులు చేయడం వేరు ఉపాధి అవకాశాలు పొందడం వేరు అని ఆయన అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆఫ్లైన్ ద్వారానే శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజన్ విద్య, వైద్యం, ఉపాధి మీదనే అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ గొప్ప విద్యా కేంద్రం గా మారుతుంది అని ఆయన అన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ నిర్వాహకులు సాధిక్, మాధురి, సూరిబాబు, నాగేశ్వరరావు, బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంత చారి, లెక్చరర్ నర్సింహరెడ్డి విద్య అధికారులు లెక్చరర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం పనిచేస్తా స్థానిక ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్ నగర్ : జనవరి 5 నియోజకవర్గ పట్టణం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నాగర సిటీ జన్స్ ఫోరం సీనియర్ ఫోరం సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం నియోజవర్గంలో ఉండి జిల్లా ప్రతి సంఘాల సభ్యులందరికీ పనిచేస్తా అని మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఈరోజు పట్టణ సీనియర్ సిటిజన్స్ ఫోరం నెలవారి సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మీయొక్క అనుభవం చాలా గొప్పది అని, మీ ఆలోచనలు మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ఉపయోగించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సహయ కేంద్రం ఏర్పాటు చేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగపతి రావు, నాగేశ్వరరావు, రాజసింహూడు, నాగభూషణం, అక్కినేని నారాయణ రావు, టి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై కిషన్ రెడ్డి విమర్శలు తగ్గవు

### – ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన రేవంత్ రెడ్డి

### – టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి


మహబూబ్నగర్:జనవరి 05):ఇతర పార్టీలతో పొత్తు ఉంటేనే గెలిచే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం తగదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడను. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర అని గుర్తు చేశారు. మిడ్జిల్ మండలంలో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పిటిసి గా గెలిచి, ఎమ్మెల్యేగా , ఎంపీగా ప్రజా సమస్యల గొంతుగా చట్టసభలలో లేవనెత్తిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఒక సింబల్ పై గెలవలేదని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలిచిన చరిత్ర మీదన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా అయి రెండు సంవత్సరాల కాలంలో పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి అయిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని అడగడం విడ్డూరంగా ఉందనీ, గతంలో అనేక సార్లు రాతపూర్వకంగా కేంద్ర మంత్రులకు ,కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసిన కేసీఆర్ మెప్పుకోసమే మీ ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదని విమర్శించారు. తెలంగాణ ఎన్నికలలో బీసీ వాదం ముందుకు తెచ్చి బీసీ అభ్యర్థులను పోటీలో నిలిపి చివరకు గెలిపించుకోలేకపోయారని అన్నారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ , నాయకులు సుభాష్ ఖత్రి, గోపాల్ రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వం వైస్సార్సీపీ ప్రభుత్వం

**కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్**

పిఠాపురం, జనవరి 5 రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామంలో రూ.94లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కనెక్షన్ అందించేందుకు కొబ్బరికాయ కొట్టి మీడియాతో మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పెట్టి గ్రామంలో వైద్యం అందిసూ వున్నారని అన్నారు. కార్పొరేట్ వైద్యంను పేదలకు అందించెందుకు స్వర్గీయ ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా అందించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్య సేవలు పెంచి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెన్షన్ 2000 నుంచి 3000వరకు పెంచుకుంటూ పోతాం అని హామీ ఇచ్చి ఈ నెల నుంచి 3000 పెన్షన్ ఇస్తూ ప్రతీ ఇంటికి పెద్దకొడుకులా నిలబడ్డాడని కొనియాడారు. కార్పొరేట్ విద్య పేద పిల్లలకు ప్రభుత్వం పాఠశాలలో అందిస్తూ దుస్తులు, పుస్తకాలు, స్కూలు బ్యాగులు, షూషు ఇవ్వడమే కాకుండా విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.15వేలు వేసి పిల్లలకు మావయ్యగా నిలిచారాన్నారు. తొలుత అరబిందో ఫార్మా కంపెని రూ.30 లక్షల నిధులు యండపల్లి గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వగా ఎమ్మెల్యే పెండెం దొరబాబు, కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు విద్యా భారతి పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావు చిన్నారావు, ఎంపీపీ కారే సుధా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు చెట్టుబత్తిన సురేష్ కుమార్, మాదిరెడ్డి దొరబాబు, జడ్పీటీసీ గుబ్బల తులసి కుమార్, మాజీ ఎంపీపీ అబ్బిరెడ్డి భావన్నారాయణ రెడి, సర్పంచ్ లు ఉమ్మిడి మేరీ జాన్, నక్కా మణికంత, రావి రమేష్, కర్రి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.







## బడుగు బలహీన వర్గాలకు అభయస్తం ఆరు గ్యారెంటీలు అందిస్తాం

### – ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



వనపర్తి జిల్లా జనవరి 05)ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదవ వాడు జాతర మైదానంలో ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులైనా వాకిటి శ్రీహరి మరియు తెలంగాణ రాష్ట్ర కల్లుగీత చైర్మన్ నాగరాజ్ గౌడ్ వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేసి గెలిపియడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని చేపట్టారు బడుగు బలహీన వర్గాల కోసమే అభయస్తం 6 గ్యారంటీలు అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రమాణస్వీకారం చేసిన 48 గంటల్లో రెండు గ్యారంటీలు పూర్తి చేసామని అని అన్నారు.మిగతా గ్యారెంటీలను వంద రోజుల్లో అందరికీ న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు అందులో ఎవరికి ఎలాంటి సందేశం ఉండకూడదని అరులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు వర్తిస్తాయని అన్నారు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురే రూమ్ లేదని తెలియజేయడంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటనే స్పందించి మార్చురే రూముకు సంబంధించిన నిధులనుమంజూరు చేస్తానన్నారు.ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా సలహాలు సూచనలు పాటించి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు %ని% ప్రశాంత్ కుమార్ రెడ్డి మక్తల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బ్రిలియంట్" ఆధ్వర్యంలో నవోదయ విద్యార్థులకు అవగాహన



సారపాక జనవరి 5 నేటివిశ్వం గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ లో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జనవరి 20 వ తేదీన జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 07-01-2024. ఆదివారం ఉదయం 9:30 ని: లకు బ్రిలియంట్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు.మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్ ల లో 5 వ తరగతి చదువుతున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకో గలరని బి.ఎన్. ఆర్ ఒక ప్రకటన లో తెలియజేశారు.నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరు పూర్తి వివరాలకు సంప్రదించగలరు. బ్రిలియంట్ స్కూల్ సారపాక సెల్:9866283566, 7675040619

## ప్రెస్ అకాడమీ చైర్మన్ గా దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

### స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రత్నకుమార్




కొత్తగూడెం జనవరి 5 :దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు ప్రెస్ నోట్ విడుదల చేసిన దళిత జర్నలిస్టు ఫోరం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అక్కరపు రత్నకుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవికి దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని దళిత జర్నలిస్టుల ఫోరం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రత్న కుమార్ అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవితో పాటు ప్రతి జిల్లాలో జర్నలిస్టు అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుకి సభ్యులు గా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళిత జర్నలిస్టులను మొదటి విడతలో అవకాశం కల్పించాలని కోరారు.గత ప్రభుత్వం ధళిత భందు ఇస్తామని కాయితలకి పరిమితమయ్యి మొండి చెయ్యి చూపారు. కాంగ్రేస్ పార్టీ దివంగత ఇందిరాగాంధీ దళితులను ఎంతో ఆదుకున్న ప్రభుత్వం గా గుర్తింపు ఉంది. దళితులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమ కండ్లకు కనిపించేలా నేడు డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి ఇవ్వడము అందరం కనులారా చూస్తున్నాం. అదే ప్రేమను దళిత జర్నలిస్టులపై కూడా చూపి వారికి ఇళ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో మొదటి విడతలో దళిత జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జర్నలిస్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ కోరారు

# సంపాదకీయం

## బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు !

ఎన్నికల్లో ఓటమిని బీఆర్ఎస్ అంగీకరించలేకపోతోందని ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో అర్థం అవుతోంది. నెలరోజులు తిరక్కుండానే కాంగ్రెస్‌ను 420 అంటూ బుక్‌లెట్ విడుదల చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా చూడాలి. దాదాపు పదేళ్లపాటు అహంకారంతో కూడిన అధికారం చెలాయించి..తెలంగాణను అప్పులకుప్పగా తయారు చేసిన కెసిఆర్, ఆయన కుటుంబం ఇప్పుడు, అప్రజా స్వామికంగా మాట్లాడుతోంది. అధికారం పోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రేలాపనలు చేస్తోంది. దళిత సిఎం వంటి హామీ మొదలు అనేక హామీలను అమలు చేయకుండా, తెలంగాణ అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను దోచుకున్నది చాలక ఇప్పుడు ..కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే బురదజల్లే మైండ్‌గేమ్ ఆడుతోంది. ఎక్కడ తమ అవినీతిని తవ్వి తీస్తారోనన్న భయం బిఆర్ఎస్ నేతలను వెన్నాడుతోంది.

అందుకే నిద్ర పోవడం లేదు. వెంటనే హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదేమో. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓట్లు పడాలంటే ఇలాంటి ఎత్తుగడలు వేయాలని అనుకుంటున్నారేమో...ఇంకా అధికార మత్తు వీడకపోవడం వల్ల..తమకు అధికారం లేదన్న నిజాన్ని గుర్తించకుండా చేస్తున్న విపరీత వ్యాఖ్యలు తప్ప మరోటి కాదు. వారి మాటలు వింటున్న వారికి వెగటు పుట్టించడమే గాకుండా..ప్రజల్లో ఛీత్కరించుకునే పరిస్థితి రాబోతోంది. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేశారని, తమను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖలు ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ముఖ్యంగా కెటిఆర్ తదితరులు ఇలా అనుకుంటున్న తీరును రిదిద్దుకుంటే మంచిది. నిజానికి ప్రజలు సరిగ్గానే ఓటేశారు. కెసిఆర్ అహంకార పూరిత అధికారాన్ని తట్టుకోలేకనే దించేశారు. దీనికి లెక్కలు కట్టాల్సిన పనిలేదు. తమకు , కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండు శాతం ఓట్ల తేడానేనని లెక్కలేయడం మానేస్తే మంచిది. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికీ బిఆర్ఎస్ అని చెప్పక తప్పదు.



32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకోవాల్సిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్రస్టేషన్‌ను నిరూపిస్తోంది. అధికారమనే పొర కమ్మడంతో ప్రజలు కనిపించక పాలన చేశారు. ప్రజాభవన్ వద్దకు వెళితే ప్రజలు ఎలాంటి సమస్యలతో వస్తున్నారో కనిపి స్తుంది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ పేర్లతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి, బలవంతంగా రైతుల భూములు గుంజుకుని, తమ ఫామ్‌హౌజ్ భూములకు మాత్రం కంచెలు వేసుకుని నిరంకుశంగా పోలీసులతో లాఠీ దెబ్బలు తినిపించి, ప్రజలను, రైతులను జైళ్లకు పంపి, ఊచలు లెక్కబెట్టించిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు. ఇవన్నీ కాదనలేని సత్యాలు. నిరంకుశ పాలనను తారాస్థాయికి తీసుకుని వెళ్లిన విషయం మరచిపోయి. ..ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడితే ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. మొత్తంగా కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ హైకమాండ్ తీరు తప్పుల్ని దిద్దుకునేలా కనిపించడం లేదు. ఎందుకు ప్రజలు తమను దూరం పెట్టారో కారణాలను విశ్లేషించడం లేదు. లోతుగా విశ్లేషిస్తే గ్రేటర్‌లో తప్ప.. మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏకంగా పది శాతానికిపైగా ఓట్ల తేడాతో వెనుకబడిందని ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్దిచెప్పుకుంటే సరిపోదు. తప్పులు సరిదిద్దుకుందామన్నా ఇప్పుడు అవకాశం లేదు. కాళేశ్వరం పాపం బద్దలు కాబోతున్నది. సింగరేణి పాపం కూడా బద్దలు కాబోతున్నది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపకం, దళితబందు..ఇలా అన్ని స్కీమ్‌ల వెనక పెద్దపెద్ద స్కాములు ఉన్నాయని అంటున్నారు.

ఇవన్నీ గమనించే కేటీఆర్ పదేపదే ఈ రెండుశాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరించడం వల్లనే ప్రజలు తమకు బుద్ధి చెప్పారని అంగీకరించే సంస్కారం బిఆర్ఎస్ నేతలకు లేకుండా పోయింది. వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్నది అర్థం అయ్యింది. అందుకే నెలరోజులు కూడా కానీ కొత్త ప్రభుత్వాన్ని ఎలా బద్‌నామ్ చేయాలా అని ఆలోచన చేస్తున్నారు. ఓ వైపు బిజెపి, మరోవైపు బిఆర్ఎస్ ఇదే పనిలో ఉన్నాయి. తెలంగాణలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు విడుస్తున్నారు. కేటీఆర్ తీరు చూస్తుంటే అధికారం లేకపోవడంతో ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది.

ప్రజల తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని ప్రజలు కూడా నిట్టూరుస్తున్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని, మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తేనే బిఆర్ఎస్‌కు మనుగడ ఉంటుంది. ఇలాగే పిచ్చిపిచ్చిగా వాగితే మాత్రం ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయం. ప్రజల నాడిని పసిగట్టి ఆత్మపరిశీలన చేసుకుని పాలనను ప్రజలకు చేరువ చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యింది.

ప్రజలంటే లెక్కలేకుండా వ్యవహరించింది చాలక... సిఎం అన్నవాడు ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందని వాదించిన మూర్ఖులు...ప్రజల ఓట్లు ఎందుకు కావాలో చెప్పలేదు. ప్రజలు కూడా తమకు అవసరం లేని, తమను కలవని సిఎం వద్దను కున్నారేమో.. అందుకే ఓడించారేమో.. వీరు ఇలాగే మాట్లాడితే..ఇలాగే లెక్కలు వేస్తే..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత భంగపాటు తప్పదని గుర్తించాలి. అందుకే మంత్రి సీతక్క ఓ మాట అన్నారు...తమది గడీల పాలన కాదని..గరీబు బిడ్డల పాలన అని.

# ఏపీ బాటలో తెలంగాణ!

## వలంటీర్ల నియమకాలు..



హైదరాబాద్, సాక్షి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి.. విజయవంతంగా ప్రజల వద్దకే పాలన అందిస్తున్న విషయం తెలిసిందే.

ఇదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా.. వలంటీర్ల వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టనున్నది. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతున్నారు. ఇందిరమ్మ కమిటీలను ఊరు వాడ ఏర్పాటు చేయాలని ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణలో దాదాపు 80,000 వాలంటీర్ ఉద్యోగాలు నియామకం చేపట్టనున్నట్లు సమాచారం.ఎన్నికలకు ముందు కూడా రేవంత్ రెడ్డి ఒక ఇంటర్వ్యూలో వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చే యోచన ఉన్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే కార్యకర్తలను వలంటీర్లుగా నియమిస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు దీనిని అమలు చేయబోతున్నట్టు తెలుస్తున్నది ఇందులో భాగంగానే ‘ఇందిరమ్మ కమిటీ’లను ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్తున్నారు.ఆరు గ్యారెంటీలకు వాలంటీర్ల వ్యవస్థ ఎంతో ఉపయోగం..

ఆరు గ్యారెంటీల అమలు, కార్యకర్తలకు ఉపాధి కల్పన, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి వాటికి సంబంధించి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళు _న్నది. వలంటీర్ల నియామకంలో భాగంగానే ‘ఇందిరమ్మ కమిటీ’ లను తెరపైకి తీసుకొచ్చారన్న ప్రచారం జరుగుతున్నది. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని బుధవారం జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ సీనియర్ నేత మల్లు రవి స్వయంగా ప్రకటిం చారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలుకు వాలంటీర్ల వ్యవస్థ ఎంతో ఉపయోగంగా ఉంటుంది.దీనిపై ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైనట్టు సమాచారం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ కమిటీలో ఐదు నుంచి ఆరుగురు సభ్యులుంటారు. వీరంతా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులేనని కూడా ప్రకటించారు. దీనిని బట్టి చూస్తే ఇది పక్కాగా వలంటీర్ వ్యవస్థేనని తేలిపోయింది. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు, 142 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ లెక్కన దాదాపు 80 వేలమంది వలంటీర్లను నియమించాల్సి ఉంటుంది.ఇక ఏపీ గ్రామ, వార్డు వలంటీర్లకు ప్రతి నెలా గౌరవ వేతనంగా చెల్లిస్తున్న రూ.5,000కు అదనంగా మరో రూ.750ను ప్రోత్సాహకంగా ఇస్తున్న విషయం తెల్సిందే. ఇక తెలంగాణలో కొత్తగా రానున్న వలంటీర్లకు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంత ఇస్తుందన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. వీరికి కూడా దాదాపు రూ.5000 నుంచి రూ.10,000 మధ్యలో ఇచ్చే అవకాశం ఉంది.

## జైల్లోని తమిళనాడు మంత్రికి సుప్రీంకోర్టులో ఊరట



న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి (ప్రస్తుతం జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నారు) సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బాలాజీని మంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఓ సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం కొట్టివేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా రాష్ట్ర కేబినెట్ నుంచి తొలగించడం కుదరదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

పోర్ట్‌ఫోలియో లేని బాలాజీని మంత్రిగా కొనసాగాలా వద్దా అనేది ముఖ్యమంత్రే నిర్ణయిస్తారని చెబుతూ.. ఇంతకు ముందు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది.‘ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా? లేదా? అనే విషయాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. అంతేగానీ సంబంధిత వ్యక్తి మంత్రిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలివేస్తుంది’ అని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది.గతంలో మద్రాస్ హైకోర్టు తీర్పును సామాజిక కార్యకర్త ఎంఎల్ రవి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

మనీలాండరింగ్ కేసులో బాలాజీని దర్యాప్తు సంస్థ ఈడీ అరెస్ట్ చేసినప్పటికీ.. ఆయన తమిళనాడు ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారాయన. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కూడా.. క్రిమినల్ ప్రాసిక్యూషన్ పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని మంత్రి పదవిని నిర్వహించకుండా నిరోధించలేదని, కేవలం అతడు దోషిగా తేలితే మాత్రమే ఆ పదవికి అనర్హుడిగా గుర్తిస్తారని కోర్టు ప్రస్తావించింది. ఎంఎల్ రవి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత

### – మంచుదుప్పటి కప్పకున్న అటవీప్రాంతం

ఆదిలాబాద్,జనవరి5: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గతం వారం రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎముకలు కొరికే చలితో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజాము నుంచే మంచు దట్టంగా అలుముకొని.. ఉదయం 9 గంటలు దాటినా సూర్యుడు కనపడటం లేదు. పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి ప్రభావంతో వృద్ధులు, చిన్నారులు, రైతులు, వ్యవసాయ కూలీలు అవస్థలు పడుతున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచుతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయాన్నే రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నారింజ పండ్ల వాహనం బోల్తా పడింది. తాజాగా, సితగొంది సమీపంలోనూ ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. మరోవైపు, పొగమంచు కారణంగా శనగ, పత్తిపంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయాన్నే ఎక్కడ చూసినా చలిమంటలే దర్శనమిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి చలి తీవ్రత పెరిగిందని.. ఉదయం వాకింగ్ సమయం కూడా ఆలస్యంగానే ప్రారంభమవుతుందని పలువురు చెబుతున్నారు. ఓ వైపు చలి, మరోవైపు పొగమంచుతో ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అడవులు అత్యధికంగా ఉన్నాయి. దీంతో అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యధికంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం పూట పొగమంచు దట్టంగా అలుము కుంటోంది. దీంతో రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిన్నెధారిలో 12.1, కెరమెరి 12.6, ధనొర 12.6, ఆసిఫాబాద్ 12.9, తిర్యాణి లో 13.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు ఆదిలాబాద్ జిల్లాలోని బజార్ హత్నూర్ లో 13.3, సోనాల 13.3, పొచ్చర 13.5, అర్లి (టి)13.8, నేరడిగొండ 14.0 డిగ్రీలుగా నమోదయ్యాయి. నిర్మల్ జిల్లాలోని పెంబిలో 13.3, కుబీర్ 14.0, జామ్ లో 14.8, బిరవెల్లిలో 15.2 డిగ్రీలుగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలోని నీల్వాయిలో 14.5, కొండాపూర్ 14.6, భీమారం 14.7, నెన్నెల్ 14.8, కోటపల్లిలో 15.0 డిగ్రీలుగా నమోదయ్యాయి.

## ఫ్యూయెల్ సెల్ టెస్ట్ సక్సెస్: ఇస్రో




బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కొత్త(ఇస్రో) ఏడాదిలోనూ దూసుకుపోతోంది. కొత్త సంవత్సరం తొలిరోజున పీఎస్ఎల్వీ–సీ58తోపాటు గగనతలంలోకి పంపిన ఫ్యుయల్ సెల్‌ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది.అంతరిక్షంలో దాని పని తీరుకు సంబంధించిన డేటాను సేకరించింది. ఈ డేటాతో ఫ్యుయెల్ సెల్ పనితీరును పూర్తిస్థాయిలో విశ్లేషించనుంది. ఈ విషయాన్ని ఇస్రో శుక్రవారం ‘ఎక్స్’లో ప్రకటించింది.భవిష్యత్తులో అంతరిక్ష కేంద్రాల్లో వాడే విద్యుత్ ఉత్పత్తి కోసం ఇస్రో ఫ్యుయెల్ సెల్‌ను రూపొందించింది. వంద వాట్ల క్లాస్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెంబ్రేన్ ఫ్యుయెల్‌సెల్‌ను విజయవంతంగా పరీక్షించి విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు ఇస్రో తెలిపింది. ఈ రసాయన చర్యలో ఫ్యుయెల్ సెల్ కేవలం నీటిని మాత్రమే బై ప్రోడక్ట్‌గా విడుదల చేసింది. ఇదే లాంచ్ వెహికిల్‌లలో ఇస్రో ఎక్స్–రే పొలారిమీటర్ ఉపగ్రహం ఎక్స్‌పోశాట్‌ను కూడా నింగిలోకి తీసుకెళ్లింది. దీంతో పాటు మరో 10 పరికరాలను కూడా నింగిలోకి మోసుకెళ్లింది.అంతరిక్షంలో వెలువడే ఎక్స్–రే కిరణాల మూలాలపై పరిశోధించేందుకు ఎక్స్‌పోశాట్‌ను ఇస్రో నింగిలోకి పంపింది. నాసా తర్వాత అంతరిక్షంలో వెలువడే ఎక్స్‌రే కిరణాలపై పరిశోధన చేస్తున్నది ఇస్రోనే కావడం విశేషం. ఎక్స్‌రే కిరణాల మీద పరిశోధనకుగాను అమెరికా 2021లో ఐఎక్స్‌పీఈ శాటిలైట్‌ను నింగిలోకి పంపింది.

# షర్మిల రాకతో వేడెక్కనున్న ఎపి

### -మారనున్న రాజకీయ సమీకరణాలు

### - కాంగ్రెస్‌కు కలిసి వస్తుందనన్న ప్రచారం



విజయవాడ,జనవరి5 ఎపి రాజకీయాలు వేడెక్కాయి. అనూహ్య మలుపులు తిరగబోతున్నాయి. షర్మిల రాకతో ఇక తమకు అంతా సానుకూలమే అన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అన్నత జగన్ వదిలిన బాణాం ఇప్పుడు బూమరాంగ్ అవుతోంది. ఈ బాణం అన్నను దెబ్బతీయడానికా లేక..టిడిపి, జనసేన, బిజెపిలను దెబ్బతీయడానికా అన్నది ప్రజల చేతుల్లో ఉంది. షర్మిలను ఎపి కాంగ్రెస్ రాజకీయాల్లో దింపేది లేనిదీ ఇంకా స్పష్టం చేయలేదు. అయితే తెలంగాణలో ఆమెతో పనిలేదు. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెప్పుకోవడం కూడా అతిశయం తప్ప మరోటి కాదు. ఢిల్లీలో ఓ వైపు షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సమయంలోనే..ఎపి సిఎం జగన్ తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శ పేరుతో కలిసి చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ నమ్మకంతోనే వైనాట్ 175 అంటూ ..ఎన్నికలకు వెళ్లడానికి సిద్దంగా ఉన్నారు. సిట్టింగ్‌లను మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం వంటివన్ని చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలను కుంటున్న జగన్ ఆశయానికి దెబ్బగానే పరిగణించాలి. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. అన్న చర్చ ఇప్పుడు ఎపి రాజకీయాల్లో సాగుతోంది. నిన్నమొన్నటి దాకా తెలంగాణ బిడ్డను అని బలంగా చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పొలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఢీకొనబోతున్నారు. రాజకీయాల్లో బంధుత్వాలకు తావులేదని మంత్రి పెద్దిరెడ్డి ప్రకటించారు. ఏ పార్టీతో అవమానాల పాలుపడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళ్తున్నార. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సాఆర్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి ఎదురుదెబ్బ కాగలదని అనుకుంటున్నదే.

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

### – మాజీమంత్రి, ఎమ్మెల్యలే భూకబ్జాలపై ఫిర్యాదులు

### –మల్లారెడ్డి, ఎమ్మెల్యేలపై చర్యలకు డిమాండ్

హైదరాబాద్,జనవరి5 ప్రజావాణిలో ఎమమెల్యేలు, నాటి మంత్రుల భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో దానం నాగేందర్, మాజీమంత్రి మల్లారెడ్డిలు కబ్జాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ముందు మాజీ మంత్రి మల్లారెడ్డి బాధితులు ఆందోళన చేశారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో సర్వేనెంబర్ 648/650లోని తమ భూములను మల్లారెడ్డి కబ్జా చేశారంటూ ఆరోపించారు. ప్రజావాణిలో తమ సమస్య విన్నవించేందుకు 600 మందికి పైగా బాధితులు వచ్చారు. శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలోని తమ భూములను మల్లారెడ్డి అప్పటి తన అధికారాన్ని ఉపయోగించి కబ్జా చేసారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. మల్లారెడ్డి నుంచి తమ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. మరో వైపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణా నగర్ ప్లాట్ ఓనర్స్ నిరసన చేపట్టారు. కాప్రా సర్వేనెంబర్ 647/1, 648/ 654లో భూమిని మంచిర్యాల ఎమ్మెల్యే కబ్జా చేశారంటూ ధర్నాకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. కాగా, ప్రజావాణికి భారీ స్పందన వస్తుంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజావాణికి భారీగా జనం తరలివచ్చారు. ఇదే క్రమంలో మెదక్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజా పాలన సమావేశం రసాభసగా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముందు రైతులు ఆందోళనకు దిగారు. తమ భూములు కబ్జాకు గురైనా అధికారులు పట్టించు కోవడం లేదని ÷ర్ అయ్యారు. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యాక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తుండగా రైతులు ఆందోళన చేశారు. తమ భూములు కబ్జాకు గురయ్యాయని రైతులు ఎమ్మెల్యేను నిలదీశారు. కబ్జాదారులకు తాసిల్దార్ మద్దతిస్తున్నాడంటూ ఆరోపించారు. 10 సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.




## రూ. కోటికి పైగా జీతంతో జాబ్స్..

### ఏకంగా 85 మందికి..

భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన బాంబే, ఐఐటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) 2023-24 ప్లేస్‌మెంట్ సీజన్ ఫేజ్-1లో 85 మంది విద్యార్థులు రూ.1 కోటి కంటే ఎక్కువ వార్షిక ప్యాకేజీలతో జాబ్ ఆఫర్‌లను పొందారు.దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.ఐఐటీ బాంబే ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 388 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయి. ఇందులో యాక్సెంచర్, ఎయిర్‌బస్, యాపిల్, బార్‌క్లేస్, గూగుల్, జెపి మోర్గాన్ చేజ్, మైక్రోసాఫ్ట్, టాటా గ్రూప్ వంటి ప్రముఖ రిక్రూటర్‌లు ప్లేస్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ఉన్నాయి.రిక్రూట్‌మెంట్‌లో 1,340 మంది విద్యార్థులు



హాజరు కాగా, ఇందులో 1,188 మంది ఉద్యోగాలు సాధించారు. ఇందుకో కూడా ఎక్కుమంది ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఉద్యోగాలు సాధించారు.

## చిన్న టిప్స్.. పెద్ద ప్రయోజనం..

### న్యూ ఇయర్లో ఈ ఐదు అలవాట్లు మార్చుకుంటే ఇక దూసుకెళ్తారు..




ఆధునిక జీవన విధానంలో, ఉరుకుపరుగుల ప్రయాణంలో మనిషి తనను తాను కోల్పోతున్నాడు. కుటుంబ అవసరాల నేపథ్యంలో సంపాదనే ధ్యేయంగా రాత్రి పగలూ తేడా లేకుండా కష్టపడుతూ ఆరోగ్యానికి చేటు చేసుకుంటున్నాడు.

ఈ క్రమంలో అసలు విషయాన్ని మర్చిపోతున్నాడు. ఎంత కష్టపడి డబ్బు సంపాదించినా.. ఆరోగ్యాన్ని కోల్పోతే ఆ డబ్బంతా దానికే కేటాయించాల్సి ఉంటుంది. అందుకే ముందు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అవసరమైన విధంగా సంపాదన చేసుకుంటే సరిపోతోంది. ఈ కొత్త సంవత్సరంలో మీరు కొన్ని అలవాట్లను మార్చుకోవడం ద్వారా, ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడంతో పాటు మంచిగా ఆదాయాన్ని కూడా ఆర్జించవచ్చు. అలాంటి కొన్ని జీవనశైలి టిప్స్ మీకు అందిస్తున్నాం.

తెల్లవారుజాము శక్తిని అనుభవించండి..

త్వరగా పడుకోవడం, వేకువనే లేవడం అనేది మనిషిని ఆరోగ్యవంతుడిగా, ధనవంతుడిగా జ్ఞానవంతుడిని చేస్తుంది అని పెద్దలు అంటూ ఉంటారు. ఇది నిజం కూడా. త్వరగా మేల్కోవడం వల్ల మనకు అదనపు సమయం దొరుకుతుంది. తెలివిగా దానిని ఉపయోగించుకుంటే జీవితంలో బాగా రాణించే అవకాశం ఉంటుంది. ఉదయాన్నే సూర్యుని కిరణాలు శరీరానికి ఆరోగ్యాన్న కూడా అందిస్తాయి. మెరుగైన నిద్ర మీ శరీరానికి ఉత్సాహాన్ని ఇస్తుంది. కనీసం ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర, మెరుగైన శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది కెరీర్ లో ఉన్నతంగా రాణించడానికి ఉపకరిస్తుంది.

# పడిలేచిన కెరటంలా..

## మళ్లీ అపర కుబేరుడి స్థానానికి అదానీ



పోర్టుల నుంచి పవర్ వరకూ అనేక వ్యాపారాలు నిర్వహించే అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ఒకప్పుడు ప్రపంచంలోనే మూడో అత్యంత ధనవంతుడు, 2022 సెప్టెంబర్ కాలం లో ఆయన సంపద దాదాపు 149 బిలియన్ డాలర్ల మార్కును తాకింది. కానీ ఓ నివేదిక ఆయన్ను పాతాళానికి పడేసింది. దాని నుంచి బయటపడిన అదానీ పడిలేచిన కెరటంలా మళ్లీ అపర కుబేరుడి స్థానానికి చేరారు.

దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ స్థానం ఒక్కరోజులో మారిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని దాటి అత్యంత సంపన్న భారతీయుడిగా, ప్రపంచంలోని 12వ అత్యంత ధనికుడిగా గౌతమ్ అదానీ నిలిచారని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్‌లో తాజా అప్‌డేట్ సూచించింది. ఒక్క రోజులో రూ.63 వేల కోట్లుహిండెన్‌బర్గ్ రీసెర్చ్ కేసుపై సుప్రీం కోర్టు తీర్పు అనంతరం అదానీ సంపద ఒక్క రోజులోనే ఏకంగా 7.67 బిలియన్ డాలర్లు (సుమారు రూ.63 వేల కోట్లు) పెరిగింది. ఇప్పుడాయన నెట్‌వర్త్ 97.6 బిలియన్ డాలర్ల (రూ.8.1 లక్షల కోట్లు)కు చేరింది. 97 బిలియన్ డాలర్ల (రూ.8 లక్షల కోట్లు) ముఖేష్ అంబానీ సంపదను అధిగమించింది. అదానీ గ్రూప్ స్టాక్స్ దేశీయ మార్కెట్లలో ఊపందుకుంటున్న నేపథ్యంలో గౌతమ్ అదానీ సంపద త్వరలోనే 100 బిలియన్ డాలర్ల మార్క్‌ను సైతం దాటుతుందని భావిస్తున్నారు.బ్లూమ్‌బెర్గ్ ఇండెక్స్ ప్రకారం..

గౌతమ్ అదానీ కొత్త ఏడాది 2024లో ఇప్పటివరకు తన సంపదలో 13.3 బిలియన్ డాలర్లు (రూ.1.1లక్షల కోట్లు) పెంచుకున్నారు. ఒక వ్యక్తికి ఇంత తక్కువ సమయంలో సంపద పెరుగుదల ఇదే ఎక్కువ. ఇదే సమయంలో ముఖేష్ అంబానీ సంపద 665 మిలియన్ డాలర్లు (రూ.5,530 కోట్లు) మాత్రమే పెరిగింది.

### పాతాళానికి పడేసిన నివేదిక

పోర్ట్స్ టు పవర్ వ్యాపార సమ్మేళనం అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ ఒకప్పుడు ప్రపంచంలో మూడవ అత్యంత ధనవంతుడు, ఆయన సంపద 2022 సెప్టెంబర్ కాలంలో దాదాపు 149 బిలియన్ డాలర్ల మార్కును తాకింది. కానీ 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విడుదల చేసిన ఒక నివేదిక స్కై-హై వాల్యుయేషన్‌లను ఉటంకిస్తూ అదానీ గ్రూప్ స్టాక్‌లు 85 శాతం పడిపోతాయని అంచనా వేసింది. అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ నుంచి 150 బిలియన్ డాలర్లు క్షీణించాయి. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం.. 2023 ఫిబ్రవరి 27న అదానీ వ్యక్తిగత సంపద 37.7 బిలియన్ డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడడానికి ఒక రోజు ముందు వరకూ అదానీ ప్రపంచంలోని నాలుగో అత్యంత సంపన్నుడు.



## టీమిండియా వరల్డ్‌కప్ -2007 హీరోపై కేసు!

### నాడు ధోని నమ్మకం నిలబెట్టి..

టీమిండియా మాజీ క్రికెటర్, 2007 ప్రపంచకప్ హీరో జోగీందర్ శర్మ చిక్కుల్లో పడ్డారు. హరియాణా పోలీస్ శాఖలో ప్రస్తుతం డిప్యూటీ సూపరింటెండెంట్(డీఎస్పీ)గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన ఓ వ్యక్తి ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జోగీందర్ శర్మపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా హిసార్‌కు చెందిన పవన్ అనే వ్యక్తి జనవరి 1న ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో అతడి తల్లి.. ఆస్తి తగాదాల వల్ల తలెత్తిన సమస్య కారణంగానే తన కుమారుడు బలవన్మరణానికి పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.అందుకే ఆయన పేరు కూడా చేర్చారు! ఇందులో భాగంగా జోగీందర్ శర్మ సహా ఆరుగురి పేర్లను తన ఫిర్యాదులో ఆమె ప్రస్తావించింది. ప్రస్తుతం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న తమ ఆస్తి కేసు విషయంలో ఐదుగురు వ్యక్తులు తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని చెప్పినా.. డీఎస్పీగా ఉన్న జోగీందర్ శర్మ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో తన ఫిర్యాదులో జోగీందర్ శర్మ పేరును కూడా చేర్చినట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో పవన్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించారన్న ఆరోపణలతో నిందితులతో పాటు జోగీందర్ శర్మపై కూడా హరియాణా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఎఫ్ఐఆర్ నమోదు చేశాం కాగా పవన్ బలవన్మరణం నేపథ్యంలో తమకు జరిగిన అన్యాయానికి బదులుగా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని అతడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఈ కేసు పక్కదారి పట్టకుండా లోతుగా విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కోహ్లీ చేసిన పనికి దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ ఫిదా..

### ఇది కదా కోహ్లీ అంటే..




కేప్‌టౌన్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్ కేవలం రెండు రోజుల్లోనే ముగిసింది. టీమ్ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

దీంతో సిరీస్ 1-1తో సమమైంది. ఇక మ్యాచ్ ముగిసిన తరువాత టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చేసిన ఓ పని ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌కు తాను సంతకం చేసిన తన జెర్సీని కోహ్లీ బహుమతిగా ఇచ్చాడు.

కేశవ్‌కు శుభాకాంక్షలు చెబుతూ విరాట్ అతడికి ఈ కానుక ఇచ్చాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కేశవ్ మహరాజ్ వెల్లడించాడు. 'వన్ ఫర్ ది వాల్, ధన్యవాదాలు కోహ్లీ' అంటూ భారత మాజీ కెప్టెన్ నంబర్ 18 జెర్సీని అందుకుంటున్న ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు. ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది మాత్రమే కాదు.. తన కెరీర్‌లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడిన డీన్ ఎల్గర్‌కు కూడా విరాట్ తన జెర్సీని కానుకగా ఇచ్చాడు. టీమ్ఇండియా ఆటగాళ్ల సంతకాలతో కూడిన జెర్సీని కెప్టెన్ రోహిత్ శర్మ ఎల్గర్ కు ఇచ్చాడు.

పాక్ ఆటగాడి క్యాప్‌ను తాకి ఆగిన బంతి.. 5 పరుగుల పెనాల్టీ ఇవ్వని అంపైర్.. నెట్టింట రచ్చ..

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్ 55 పరుగులకే కుప్పకూలింది. భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 153 పరుగులు చేసింది. దీంతో కీలకమైన 98 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం భారత్‌కు లభించింది. అనంతరం మార్‌క్రమ్ సెంచరీ చేయడంతో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 176 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని తీసివేయగా టీమ్ఇండియా ముందు 79 విజయ లక్ష్యం నిలిచింది.

ఈ లక్ష్యాన్ని భారత్ 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (28), రోహిత్ శర్మ (17నాటౌట్)లు రాణించారు. సఫారీ బౌలర్లలో బౌలర్లలో నాంద్రే బర్గర్, కగిసో రబాడ, మార్కో జాన్సెన్ లు తలా ఓ వికెట్ తీశారు.

## టీమిండియాతో పోటీపడిన పాక్..



సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా తమ చివరి ఆరు వికెట్లు ఒకే స్కోర్ వద్ద (153) కోల్పోయిన ఘటన మరువక ముందే.. దాయాది పాకిస్తాన్ దాదాపుగా ఇలాంటి సీన్‌నే మరోసారి రిపీట్ చేసింది.ఆస్ట్రేలియాతో జరుగుతున్న నామమాత్రపు మూడో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో పాక్ తొమ్మిది పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు కోల్పోయి, ఏ విషయంలోనైనా వారు భారత్‌నే ఫాలో అవుతారనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. లోయర్ ఆర్డర్ ఆటగాళ్ల పుణ్యమా అని తొలి ఇన్నింగ్స్‌లో 313 పరుగులు చేసింది. ఆరో నంబర్ ఆటగాడు మొహమ్మద్ రిజ్వాన్ (88), ఏడో నంబర్ ఆటగాడు అఘా సల్మాన్ (53), తొమ్మిదో నంబర్ ప్లేయర్ ఆమిర్ జమాల్ (82) అర్ధసెంచరీలు చేసి పాక్‌ను ఆదుకున్నారు. అనంతరం ఆమిర్ జమాల్ అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో (6/69) తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను 299 పరుగులకే పరిమితం చేసి, ప్రస్తుత సిరీస్‌లో పాక్‌కు తొలి గెలుపుపై ఆశలు రేకెత్తించాడు. అయితే పాక్ బ్యాటర్లు ఈ అవకాశాన్ని ఒడిసిపట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యారు.సెకెండ్ ఇన్నింగ్స్‌లో 58 పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయిన పాక్.. ఆతర్వాత తొమ్మిది పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు కోల్పోయి మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు స్కోర్ 67/7గా ఉంది. ప్రస్తుతం ఆ జట్టు కేవలం 82 పరుగుల ఆధిక్యంలో ఉంది. చేతిలో

# సంక్రాంతి బరిలో హనుమాన్




థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్‌తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్‌లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతట అవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుందని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.




# సంక్రాంతి బరి నుంచి ఈగిల్ ఔట్

పోటీపడడం ఇష్టం లేక తప్పుకున్న నిర్మాతలు

తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతి సినిమాల విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొని ఉంది. తెలుగు, తమిళం కలిపి దాదాపు 10 సినిమాలు ఈ సంక్రాంతి పండుగ రోజున విడుదలకు సిద్ధమవడంతో నిర్మాతలతో పాటు ప్రేక్షకుల్లో సైతం ఏం జరుగబోతున్నదనే ఆసక్తి ఏర్పడింది. సినిమాలు ఎవరైనా వాయిదా వేసుకుంటారా అని ప్రతి ఒక్కరూ వేయి కళ్లతో ఎదురు చేశారు. ఈ క్రమంలో ముందుగా దిల్ రాజు ప్రోడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను వాయిదా వేసుకోగా తాజాగా ఈ రోజు రవితేజ నటించిన ఈగల్ సినిమాను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే కొద్దిరోజుల క్రితం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు నేతృత్వంలో కొన్ని రోజులగా చిత్ర నిర్మాతలతో మంతనాలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో ఎవరో ఒకరు తమ సినిమాను వాయిదా వేసుకోవాలని, లేదంటే అన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం అవుతుందని, ఆ తరువాత ఎవరినీ నిందించ వద్దనీ చెప్పగా ఎవరికీ వారు తాము వెనక్కి తగ్గేది లేదని, అందరమూ సంక్రాంతి తేదీకే ఫిక్స్ అయ్యామని ఆ రోజే విడుదల చేస్తామని భీష్మించుకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ పోటీ నుంచి రవితేజ తప్పుకుంటున్నట్టుగా తెలిసింది.

దీంతో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల విషయంలో కాస్త క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం దిల్ రాజు, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సంక్రాంతికి రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నిర్మాతలతో మీటింగ్ పెట్టామని, 2023 సంక్రాంతికి మూడు సినిమాలకే ఇబ్బంది అయిందని, ఇప్పుడు 5 సినిమాలు పోటీలో ఉండడంతో నిర్మాతలందరం చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

ఒక సినిమా వెనక్కి తగ్గితే ఏదో జరిగినట్టు కాదని అన్నారు. 15 రోజుల క్రితం నిర్మాతలతో మీటింగ్ పెట్టి గ్రౌండ్ రియాలిటీ చెప్పామని, ఈ రోజు మరోసారి రిలీజ్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించుకునేందుకు తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు కలిసి చర్చించామని ఈగల్ సినిమాను పోస్ట్ పోన్ చేసేందుకు హీరో రవితేజ నిర్మాతలు ఒప్పుకున్నారన్నారు. రవితేజ సపోర్ట్ ను చూసి అభిమానులు గర్వపడాలని అన్నారు. రవితేజ, ఈగల్ సినిమా నిర్మాత పీపుల్స్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరి 9న ఈగల్ సినిమా విడుదల ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ఇప్పుడు సంక్రాంతికి 'హనుమాన్', గుంటూరు కారం', 'సైంధవ్', 'నా సామి రంగ' నాలుగు సినిమాలు మాత్రమే బరిలో ఉండనున్నాయి.

# లలవ్,మౌళిగా వస్తున్న నవదీప్




టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి' గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించ బోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్‌ని మాస్ మహారాజా రవితేజ ట్విట్టర్ ద్వారా విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. సరికొత్త చిత్రంతో రాబోతున్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ పాటల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.



# లమరో వివాదంలో గుంటూరు కారం

## యద్దనపూడి కీర్తికిరీటాలకు కాపీ అంటూ ప్రచారం

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' వివాదంలో పడింది. నిన్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని యూ/ఏ సర్టిఫికెట్ కూడా తెచ్చుకుంది. అయితే ఆ తరువాత బయటకి కథ లీక్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే ఈ సినిమా యద్దనపూడి సులోచనారాణి నవల 'కీర్తి కిరీటాలు' ఆధారంగా నిర్మించిందని ఒక వార్త వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ సినిమా ఆ నవల ఆధారంగా తీసింది అయితే, మరి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆ నవలా రచయిత అయిన యద్దనపూడికి క్రెడిట్ ఇస్తారా అని కూడా వార్త నడుస్తోంది. ఎందుకో ఈ 'గుంటూరు కారం' మొదటినుండీ వివాదాల్లోనే వుంది. సినిమా అనుకున్న విధంగా మొదలవకపోవటం, మధ్యలో షూటింగ్ డిలే అవటం, ఆ తరువాత పాటల వివాదం, ఇప్పుడు మళ్ళీ 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీశారన్న ఈ వివాదం. ఇంతకు ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ 'అ.. ఆ... ' అన్న సినిమా కూడా తీశారు. అందులో నితిన్, సమంత జంటగా నటించారు. ఆ సినిమా కూడా యద్దనపూడి సులోచనారాణి నవల 'మీనా' ఆధారంగా తీసిన సినిమా. అదే నవలని కొన్ని దశాబ్దాల కిందట విజయనిర్మల దర్శకత్వంలో, కృష్ణ, విజయనిర్మల జంటగా 'మీనా' పేరుతో సినిమాగా కూడా వచ్చింది. అయితే త్రివిక్రమ్ 'అ.. ఆ... ' సినిమాగా అదే నవలని తీసినప్పుడు యద్దనపూడికి క్రెడిట్ ఇవ్వలేదు. అందరూ విమర్శించాక విడుదలైన కొన్ని రోజుల తరువాత ఆమె పేరు పెట్టి ఆమెకి క్రెడిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు 'గుంటూరు కారం' నిజంగానే యద్దనపూడి 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీసిన సినిమా అయితే ఆమెకి క్రెడిట్ ఇస్తారా? ఆ నవల, 'గుంటూరు కారం' కథ ఒకటేనా కాదా అన్నది సినిమా విడుదలైన తరువాత కానీ తెలియదు. కానీ ఒక్కటి మాత్రం ఇక్కడ చెప్పుకోవాలి. త్రివిక్రమ్ నిజంగానే 'కీర్తి కిరీటాలు' నవల 'గుంటూరు కారం' సినిమాగా మలిస్తే మాత్రం, మహేష్ బాబుకి పెద్ద విజయం వచ్చినట్టే. ఎందుకంటే ఆ నవల చాలా బాగుంటుంది, అవార్డు కూడా వచ్చింది ఆ నవలకి, అందులో తల్లి సెంటిమెంట్ తో పాటు చాలా భావోద్వేగాలు ఉంటాయి.

# పోలీస్ అధికారిగా గోపీచంద్..

## 'భీమా'

## మూవీ టీజర్ రిలీజ్

గోపీచంద్ హీరోగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం భీమా. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ రిలీజైంది. "రాక్షసుల్ని వేటాడే బ్రహ్మరాక్షసుడు వచ్చాడ్రా" అంటూ వినిపించే డైలాగ్ హీరో గోపీచంద్ ఎంట్రీని పవర్ ఫుల్ గా మార్చేసింది. గోపీచంద్ ఇందులో అక్రమార్కుల భరతం పట్టే పోలీస్ అధికారిగా కనిపించనున్నారు.

కాగా, ఈ చిత్రంలో ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ, నాజర్, నరేశ్, పూర్ణ, వెన్నెల కిశోర్, రఘుబాబు తదితరులు నటించారు. పక్కా యాక్షన్ జానర్ లో తెరకెక్కుతున్న చిత్రానికి కన్నడ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. %రిరిు

